

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 4 పేజీలు


# విద్యార్థులకు.. అపార్ కార్డ్..






- విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే దగ్గర
- అపార్ కార్డ్ పేరుతో వన్ నేషన్-వన్ ఐడీ' కార్డు
- ఆధార్ తరహాలో అపార్ కార్డ్..



**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

వన్ నేషన్-వన్ ఐడీ' కార్డు పేరుతో 'ఆధార్' తరహాలో విద్యార్థుల కోసం ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.విద్యార్థి ఎల్‌కేజీలో చేరినప్పటి నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు.. అన్ని వివరాలు ఇందులో ఉండనున్నాయి. పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు వీలుగా ఈ కార్డు ఉపయోగపడేలా చేయనుంది కేంద్ర ప్రభుత్వం. అపార్ పేరుతో 'వన్ నేషన్-వన్ ఐడీ' కార్డును అందుబాటులోకి తీసుకురానున్నారు. 2లో..

## స్థానిక సంస్థల ఎన్నికలపై ఎమ్మెల్యే నజర్..

### - పార్టీ ప్రకటించిన వ్యక్తికే మద్దతు ఇవ్వాలి..

### - ఎన్నికలకు ముందు నాయకుల మధ్య విభేదాలు వీడేనా..

**సూర్య- నవీపేట్:**

గ్రామాలలో స్థానిక సంగ్రామానికి సమయం ఆసన్నం కావడంతో విజయమే లక్ష్యంగా సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో ముందుకు సాగాలని పార్టీ ప్రకటించిన వ్యక్తికే అందరూ మద్దతు తెలుపాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కార్యకర్తలను ఆదేశించారు. మండల కేంద్రంలో గల రఘుపతి రెడ్డి గార్డెన్ లో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాది పూర్తి అయింది. గ్రామాల్లో 12 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనకు ముగింపు పలికి సర్పంచ్ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగవు కాబట్టి అధికార పార్టీ సాను భూతిపరులను సర్పంచులుగా గెలిపించు కొని పాలన కొనసాగించే విధంగా కార్యచరణ సిద్ధం చేసుకుంటున్నట్లు వినికిడి. పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడానికి అధికార పార్టీ జనవరి 26 నుంచి 4 కొత్త స్కీములు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తూ అన్ని అస్త్రాలతో గ్రామాలలో పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునే క్రమంలో సాక్షాత్తు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముందరే నాయకుల మధ్య విభేదాలు బయటపడ్డాయి. శతాబ్ద కాలంగా పార్టీ అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఆటుపోట్లను ఎదుర్కొని పనిచేసిన కార్యకర్తలను కాదని కాంట్రాక్టు (మిగతా 2లో)



## వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశం

**సూర్య కామారెడ్డి**

ప్రాపర్టీ టాక్స్ వంద శాతం వసూలు చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ఆస్తి పన్ను వసూళ్లు, నీటి చార్జీలు, త్రాగునీటి సరఫరా, శానిటేషన్ పనులు, మొక్కలకు వాటరింగ్, భవన నిర్మాణ పనులకు అనుమతులు, ఇంజనీరింగ్ పనులు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంటిపన్ను వసూళ్లు, గత ఎరియర్స్, లను వసూళ్లు చేయాలని తెలిపారు. బిల్ కలెక్టర్లు డిమాండు మేరకు పన్నుల వసూళ్లు చేయాలని అన్నారు. రోజువారీ వసూళ్ల వివరాలు బిల్ కలెక్టర్ల వారీగా నివేదికలను ప్రతీ



రోజు సాయంత్రం 6 గంటలకు తనకు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్ లు పన్నుల వసూళ్లపై రోజువారీ బిల్ కలెక్టర్ల వారీగా సమీక్షించాలని అన్నారు. అదేవిధంగా నీటి చార్జీలు వసూలు చేయాలనీ తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలకు ప్రతీ రోజూ ఉదయం 5 గంటలకు పారిశుధ్య సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్ క్షేత్ర స్థాయిలో (మిగతా 2లో)

## ఆటోను ఢీ కొన్న లారీ - ఇద్దరి దుర్మరణం

**సూర్య మాక్లూర్**

ఆటోను లారీ ఢీ కొట్టడంతో మాక్లూర్ గ్రామానికీ చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ వద్ద ఘటన చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం మాక్లూర్ గ్రామానికీ చెందిన ఇంతియజుద్దీన్ (25),షేక్ ఫర్హాన్ (24) ఆటోలో వెళ్తుండగా అతి వేగంగా వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో ఘటన స్థలంలోనే యువకులు మృతి చెందడం జరిగింది.లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు.





# కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు... మడమ తిప్పదు...

## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు

**సూర్య, కామారెడ్డి టౌన్**



రాహుల్ గాంధీ మరియు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు సభ్యులు పాలాభిషేకం నిర్వహించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో జరిగిన బిసి డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా తెలంగాణ ప్రభుత్వం మాటపై నిలబడి అసెంబ్లీలో ఆమోదం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ కులగణన బిల్లును ప్రవేశ పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆమోదం తెలిపిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన మరియు అదే విధంగా బలహీన వర్గాల పక్షాన ధన్యవాదాలు తెలుపు కుంటూ ఘనంగా పాలభిషేకం నిర్వహించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ మరియు బిసి జిల్లా అధ్యక్షుడు పుట్నాల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బీసీ కులగణన ద్వారా బలహీన వర్గాలకు చెందిన ప్రజలు సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ రంగాలలో ముందుకు వెళ్లడానికి ఈ బిల్లు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం ద్వారా బీసీలలో ఉన్నటువంటి వివిధ కులాల అన్నింటికీ న్యాయం జరుగుతుంది అని చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, ఎన్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు బిరిని సందీప్, కామారెడ్డి పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు కడెం ప్రవీణ్ కుమార్, రామారెడ్డి మండల బీసీ అధ్యక్షులు బండి ప్రవీణ్ కుమార్, శ్రీధర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో గుండె పోటుతో మృతి

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలంలోని పురాణిపేట్ గ్రామానికి చెందిన తోట జదల రాజేశ్వర్ (50) గుండె పోటుతో మృతి చెందడం జరిగింది. పొట్ట చేత పట్టుకుని ఉపాధి నిమిత్తం ఎడారి దేశానికి వెళ్లిన మృతుడు గుండెపోటుతో జనవరి 29న చనిపోవ డంతో కుటుంబం వీధిన పడింది. నిరుపేద రైతు కుటుంబానికి చెందిన మృతుడు గల్ఫ్ కార్మికునిగా పని చేస్తాడు. జనవరి 16 ఎడారి దేశానికి ఉపాధి నిమిత్తం తిరిగి వెళ్ళాడు. వెళ్లిన 13 రోజులకే గుండెపోటు వచ్చింది. వెంటనే తోటి కార్మికులు అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకునేలోపు రాజేశ్వర్ మృతి చెందడం జరిగింది. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. మృత దేహాన్ని తీసుకుని స్వదేశానికి వచ్చేందుకు బంధువులు ఏర్పాటు చేస్తున్నారు. నేడు మృత దేహం వచ్చే అవకాశం ఉంది. రాజేశ్వర్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతుని స్వగ్రామం పురాని పేట్ అయినప్పటికీ బ్రతుకు దెరువు కొరకు కుటుంబంతో నివసిస్తున్న వేల్పూర్ మండలం కుకునూర్‌లో అంత్యక్రియలు జరిగే అవకాశం ఉంది.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం

**సూర్య, బీర్కూర్**



మండల కేంద్రములో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గిరీష్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రములో, ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బం డోజం మాత్రలు ప్రతి ఒక్కరికి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీందర్, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివిజనల్ రైల్వే యూజర్ కన్సల్టివిటీ కమిటీ సమావేశం

**సూర్య, కామారెడ్డి**



డివిజనల్ మేనేజర్ రైల్వే శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన RAILWAY DRUCC సమావేశంలో పాల్గొని మన కామారెడ్డి రైల్వే స్టేషన్ సమస్యల గురించి చర్చించడం జరిగిందని కమిటీ మెంబర్ మొగిలిపల్లి భూమేష్ గుప్తా తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి రైల్వే స్టేషన్లో పలు సమస్యలపై బోర్డు దృష్టికి తీసుకెళ్లామని ఆయన అన్నారు. అంతే కాకుండా అదనపు టికెట్ కౌంటర్ రైల్వే స్టేషన్లో ముఖ్యమైన సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.ముఖ్యంగా కలెక్టర్ ఆఫీస్ కి వెళ్ళే దారిలో మ్యాన్వెల్ గేట్‌తో ట్రాఫిక్ సమస్య మరియు కాంటీన్‌లో క్వాలిటీ ఫుడ్ & స్వచ్ఛమైన నీరు మరియు పరిశుభ్రత విషయంలో చర్యలు తీసుకోవాలని మరియు ప్లాట్ఫామ్ వెడల్పు గురించి మరియు ఎక్స్ట్రా టికెట్ కౌంటర్ కోసం ముఖ్యంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరుపున వర్తకవాణిజ్య పరంగా దేవగిరి express ముంబయి నుండి వచ్చే trainలో laggage కామారెడ్డిలో దిగే విధంగా చర్యలు తీసుకోవాలని drucc member మొగిలిపల్లి భూమేష్ కోరడం జరిగిందని ఆయన తెలిపారు. సమావేశంలో డి ఆర్ యు సి సి అధ్యక్షులు, సంబంధిత రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, మాక్లూర్**



ఆలూరు మండల గౌడ సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా అర్జున్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మనీష్ గౌడ్,రాకేష్ గౌడ్, కోశాధికారిగా శ్రీకాంత్ గౌడ్, సహాయ కార్యదర్శిగా నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సాయికృష్ణ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

## - ఎంపీఓ మలహరి

**సూర్య, లింగంపేట్**





వేసవికాలం సమీపిస్తున్నందున త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ కార్యదర్శులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపిఒ మలహరి అన్నారు.గురువారం లింగంపేట్ మండల కేంద్రంలో నీటి ట్యాంక్ నుండి వెళ్లే పైపులైన్లు లీకేజ్ కావడంతో వాటిని లేబర్లతో మరమ్మతులు చేయించారు. మండల కేంద్రంలో రెండో రోజు పారిశుధ్య పనులను గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టారు.అట్టి పనులను ఆయన పరిశీలించారు.ఎప్పటి కప్పుడు మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, గ్రామపంచా యతీ సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నుల పంపిణీ

**సూర్య- నవీపేట్**



మండలంలో గల నంది గాం ప్రాథమిక పాఠశా లలో రాక్ స్టార్ గ్రూప్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులను మరియు అంగన్వాడి పిల్లలకు పలకలు, బలపాల ప్యాకెట్స్ పంపిణీ చేశారు. అనంతరం నూతన రాక్ స్టార్ యూత్ లోగోను జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు డి సంజీవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ 100 మంది విద్యార్థులకు పరీక్షలకు ముందు పరీక్ష అట్టలు, పెన్నులు, చిన్నపిల్లలకు పలకలు, బలపాల ప్యాకెట్స్ అందజేస్తూ యువత సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత శ్రమదానం, సేవా కార్యక్రమాల నిర్వాహణతో సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు విరివిగా చేయాలని యువత శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలని ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని విద్యార్థులు బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని విద్య యొక్క అవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కిషన్ రావు, వివేక్, లింగారావు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# లాభాల బాటలో దూపల్లి సహకార సొసైటీ

**సూర్య రెంజల్**



సొసైటీ బ్యాంకులో రైతుల సహకారంతో 25 లక్షలు జమ చేయడం జరిగిందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శేషుగారి భూమా రెడ్డి తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని దూపల్లి సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాజన సభలో మాట్లాడుతూ... సభలో పాలకవర్గ సభ్యులు,రైతుల సహకారంతో లాభాల బాటలో నడుస్తుందని అన్నారు.పాలకవర్గ సభ్యుల సహకారంతో ప్రధాన రోడ్డు ప్రక్కన గల 6గుంటల స్థలాన్ని కార్యాలయంనకు కొనుగోలు చేయడం జరిగిందని, సొసైటీ నిధులతో అదనపు గిడ్డంగిని నిర్మించాలన్నారు.సొసైటీ నష్టాల్లో నుంచి లాభాల్లోకి తేవడానికి సంఘ సభ్యులు సహకారం ఆమోగమని అన్నారు. సొసైటీని లాభాల్లోకి రావడానికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో పాలకవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి,ధనూర్ గంగాధర్, రవికుమార్,వరలక్ష్మి, మైని రాజ్ కుమార్,కార్యదర్శి జీవన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పి హెచ్ సి లో అమ్మ ఒడి కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, గర్భిణీలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేసినట్లు పేర్కొన్నారు. గర్భిణీలు ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి, సూచించిన మందులను వాడాలని సూచించారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మంజూర్, గంగామణి, ఎఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# వీ ఆర్ ఏల నిరసన

**సూర్య, మాక్లూర్**



మాక్లూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏ లు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 81,85 ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం సిగ్గు చేటని అన్నారు. వీఆర్ఏలను అరెస్టు చేయడం పనికి మాలిన పని అంటూ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భాస్కర్, జనరల్ సెక్రటరీ బేగరి ముత్తెన్న, నీరడి సాయన్న, కమలాకర్, వినీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాగింగ్ యంత్రం ద్వారా దోమల మందు స్ప్రే

**సూర్య బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని గత కొన్ని రోజులుగా గ్రామంలో విపరీతంగా దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడటంతో పాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఆసుపత్రి పాలవుతున్నారు.దీన్ని గమనించి గ్రామ కార్యదర్శి గంగారం గురువారం రోజు ఫాగింగ్ యంత్రం ద్వారా గ్రామములో అన్ని కాలనిలో దోమల మందు స్ప్రే నిర్వహించి మురుగు కాలువలను గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యభిచార గృహాలు నిర్వహిస్తే

## - డయాల్ 100 కు ఫోన్ చేయండి

**సూర్య - మోపాల్**



సామాన్య మహిళలను వ్యభిచారం వైపు మళ్లిస్తే డయాల్ 100 కు ఫోన్ చేయాలని, వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ ఎస్. ఏసీపీ. నాగేంద్ర చారి తెలిపారు. జిల్లాలో పేద, మధ్య తరగతి గృహిణులు, కళాశాల విద్యార్థినులను లక్ష్యంగా చేసుకొని కొందరు వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్నా రాని ఇలాంటి కేసులు జిల్లాలో తరచూ నమోదు అవుతున్నయని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా కార్యకలాపాలు జరిగితే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

# భేటీ బచావో బేటి పడావో

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండల కేంద్రంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల యొక్క స్త్రీ పురుష నిష్పత్తి మనదేశంలో కావచ్చు మన రాష్ట్రంలో మన జిల్లాల ముఖ్యంగా మన మండలంలో హెచ్చుతగ్గుల గురించి చర్చించి ఆడపిల్లల్ని సంరక్షించాలి ఆడపిల్లల్ని చదివించాలి ఆడపిల్లలని ఎదగనివ్వాలి అనే నినాదంతో గర్భవతులు బాలింతలు పిల్ల తల్లులకు అత్తలకు అందర్నీ పిలిపించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ముఖ్యంగా బాల్య వివాహాలు జరగకూడదని బాల్యవివాహాలు జరగడం వల్ల కలిగే నష్టాలు చట్టరీత్యా ఉన్నటువంటి శిక్షలు గురించి చెప్పడం జరిగింది ముఖ్యంగా బ్రూణ హత్యలు జరగకూడదని పిసిపి ఎన్ డి టి చట్టం గురించి తెలియజేయడం జరిగింది అలాగే లింగ నిర్ధారణ చేయడం అత్యంత క్రూరమని రహస్యంగా ఎక్కడ చేయించుకోవద్దని అలా చేస్తే చట్టరీత్య నేరమని తెలియజేస్తూ ఆడపిల్లల్ని మగ పిల్లల్ని సమానంగా విలువలతో కూడిన విద్యను సంస్కారాన్ని అలవర్చాలని డీ డబ్ల్యూ మేడం రసూల్ బి గారు ఈ సభాముఖంగా తెలియజేశారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంకా ప్రొజెక్టర్ ద్వారా సినీ ఫి లిమ్స్ ద్వారా కొన్ని రకాల బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు బృణ హత్యల వల్ల ఎటువంటి బాధ ఉంటుందో ఈ కార్యక్రమాలు చూయించారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిడబ్ల్యుఓ రసూల్ భి, మేడం గారు మండలం ఎంపీడీవో సారు ఎమ్మార్వో సార్, సిడిపిఓ భార్గవి మేడం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ టి రమాదేవి,ఏపీఓ మేడం,,ఏపీఎం, సార్ నిజామాబాద్ ఐ సి పి ఎస్ నుండి జంరు మేడం, హెల్త్ సూపర్వైజర్ అలాగే అంగన్వాడీ టీచర్లు ఆశాలు ఏఎన్ఎంలు. సీఏలు, గర్భిణీలు బాలింతలు పిల్ల తల్లులు అత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రక్త పరీక్ష చేయించుకుని రిస్కు తగ్గించుకోవాలి

**సూర్య- నవీపేట్**




మండల కేంద్రంలో గల మహా లక్ష్మి టెంపుల్ ఆవరణలో వడ్డెర కుల సంఘ నాయకులతో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లింకు వర్కర్ వడ్డే రవి మాట్లాడుతూ.. గ్రామాలలో రిస్కు పెరగకుండా ఉండేందుకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని. అందరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని. సుఖ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. హెచ్ఐవి, టిబి, ఎస్టిఐ సుఖ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మీరందరూ సహకరిస్తే రిస్కును తగ్గించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజు, గంగాధర్, సంతోష్, శ్రీనివాస్, రమేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## వి.ఆర్.ఏ సమస్యలు పరిష్కరించాలి

**సూర్య,భీమ్‌గల్**



వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించాలని మండల వి. ఆర్.ఏ సంఘం అధ్యక్షులు కొండయ్య, ఉపాధ్యక్షులు సాయిలు అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏ ల అరెస్ట్ కు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించారు. వీఆర్ఏ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ షబ్బీర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా గ్రామాలలో వెట్టి చాకిరీ చేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవో 81, 85 లను వెంటనే అమలు చేయాలనీ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీఆర్ఏ ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అన్ని గ్రామాలకు చెందిన వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని బాంబే క్లాత్ హౌస్ అధినేత లాల్ పుట్టినరోజు సందర్భంగా గురువారం క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు బాంబే క్లాత్ హౌస్ యజమానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఉపాధ్యాయులు సిద్ధరాములు, స్వామి, కుమార్, శ్రీలత పాఠశాల విద్యార్థులు ఉన్నారు

## సమాజంలో బాల్య వివాహాలను అరికట్టాలి

**సూర్య రెంజల్**



సమాజంలో జరుగుతున్నటువంటి బాల్య వివాహాలను అరికట్టాలి అని డిహెచ్ఈబ్లు మిషన్ కోఆర్డినేటర్ స్వప్న అన్నారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో బేటి బచావో–భేటీ పడావో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్నటువంటి బాల్యవివాహాలను అరికట్టాలని, మహిళలు, చిన్నారుల అక్రమ రవాణా నివారణకు కృషి చేయాలన్నారు. బాలికలకు రక్తహీనత లోపంపై అవగాహన కల్పించారు. విద్యార్థినిలకు పలు అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, ఐసిపిఎస్ సిబ్బంది బాబురావు, కోఆర్డినేటర్ పుష్ప, ఉపాధ్యాయుల బృందం, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగంపేట్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడుగా బొల్లారం క్రాంతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా బొల్లారం క్రాంతిని గురువారం బిజెపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కమిటీ నియమించింది.మండల బీజెపి నాయకుల అభిప్రాయంతో మండల కేంద్రానికి చెందిన బొల్లారం క్రాంతిని లింగంపేట్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు మండల బీజేపీ నాయకులు వెల్లడించారు. ఏబీవీపీలో చురుకైన నాయకుడుగా ఐదు సంవత్సరాలు పనిచేసిన ఇతనికి బిజెపి మండల అధ్యక్షుడుగా అవకాశం రావడం పట్ల బిజెపి పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతు మండలంలో బీజేపీ పార్టీని బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. నన్ను మండల అధ్యక్షుడుగా కావడం కోసం కృషి చేసిన జిల్లా,మండల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దక్షిణ ప్రాంగణంలో నియామక పత్రాలు అందుకున్న అధ్యాపకులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని స్థానిక బిటిఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణానికి చెందిన పలువురు అధ్యాపకులు తమకు కేటాయించిన నూతన బాధ్యతల నియామక పత్రాలను, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఫిజిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ గా డాక్టర్ మోహన్ బాబు,సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ హెడ్ గా డాక్టర్ అంజయ్య,జియో ఇన్ఫర్మేటిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ గా డాక్టర్ సబిత,ఫిజిక్స్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా డాక్టర్ హరిత లక్కరాజు,కెమిస్ట్రీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా డాక్టర్ నాగరాజు నియమితులయ్యారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి బోధన అందే విధంగా ప్రయత్నం చేయాలని,సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నియామక పత్రాలు అందుకున్న అధ్యాపకులు మాట్లాడుతూ తమను ఆయా బాధ్యతల్లో నియమించినందుకు వైస్ ఛాన్సలర్ కి రిజిస్ట్రార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారులకు పోషకాహారాన్ని అందించాలి

**సూర్య రెంజల్**



అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు పోషకహారాన్ని తప్పని సరిగా అందించాలని మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ సూచించారు. రెంజల్ మండలంలోని వీరన్న గుట్టలో గల అంగన్వాడి కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన రికార్డులను, ఆహార పదార్థాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి నాణ్యమైన పోషకాహారాన్ని తప్పనిసరిగా అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులను చేరిక మరింత మెరుగ్గా చేపట్టాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాజు, అంగన్వాడి కార్యకర్త చిన్నారులు ఉన్నారు.

## తహసీల్దార్ కు తీర్మాన పత్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బాల్కొండ**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో సామాజిక ఆర్థిక ఉపాధి విద్య మరియు కుల సర్వే 2024 నిర్వహించి తీర్మానాన్ని శాసనసభలో శాసనమండలిలో ఆమోదించినందుకు ఈరోజు బాల్కొండ తహసీల్దార్ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు అభినందన తీర్మానానం చేసి పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేంకటేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ చిట్యాల శ్రీనివాస్, కిషన్ గౌడ్, యనుస్, ప్రవీణ్ గౌడ్,చాట్ల నరేష్,అన్వర్, సాగర్, మదర్,వాహబ్ , సతీష్, గంగాధర్, నాగేష్ రంజిత్, రాజలింగం, హనుమాత్, తదితరులు పాలుగోన్నారు.

## హరిజనవాడలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్సై

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక హరిజనవాడలో మండల కేంద్రానికి చెందిన జ్ఞాన ప్రకాశ్ రెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం ఆరు సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం సీసీ కెమెరాలను ఎస్సై ఆంజనేయులు ప్రారంభించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటికొండ బాబు, దప్పు రవి, కోటాను స్వామి, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉదయం పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణం లోని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్రెడ్డి ఉదయం నుండే సుడిగాలి పర్యటనలు చేపట్టారు. ఉదయం 5 గంటల నుండి సఫాయి కార్మికుల పనితీరును ఆయన పరిశీలించారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ పర్వేజ్ తో పాటు ఆయన పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించారు. స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో సఫాయి కార్మికులు చేస్తున్న పనిని పరిశీలించారు.అక్కడే ఉన్న మున్సిపల్ ట్రాక్టర్‌ను పరిశీలించి ట్రాక్టర్ పనితీరు చెడిపోయినడవకపోవడంతొ ఒక ఇంత కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి తోడు ట్రాక్టర్కు వెనుక భాగం డోర్ లేకపో వడంతో డాక్టర్లు చెత్త పూర్తిగా నిండకపోవడంతో సగం ట్రాక్టర్ తో చెత్తను తరలించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు వెంటనే ట్రాక్టర్కు వెనుక డోర్ ఏర్పాటు చేయాల్సిందిగా పర్వేజ్ ఆదేశించారు. ఆయా వార్డులలో సఫాయి కార్మికులు చేస్తున్న పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

